క్లుప్తంగా

ట్రాఫిక్ కిట్లు పంపిణీ



నందిగామ: ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ బి రవికిరణ్ సూచించారు.డివిజన్ పరిధిలోని నందిగామ, జగ్గయ్యపేట పట్టణాల్లో పనిచేస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి గురువారం స్థానిక ఏసీపీ కార్యాలయంలో ట్రాఫిక్ కిట్లను ఆయన అందజేశారు. నందిగామ పట్టణ ఇన్‌స్పెక్టర్ హనీష్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేకాకర్షణగా నమూనా బ్యాలెట్



నందిగామ: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నందిగామలోని గాంధీసెంటర్‌లో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎ. రవీంద్రరావు ఆధ్వర్యంలో నమూనా బ్యాలెట్ యూనిట్ బెలూన్‌ను గురువారం ఏర్పాటు చేశారు. ఆకర్షణీయమైన లైట్లతో ఏర్పాటు చేసిన ఈ బెలూన్ చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. బ్యాలెట్ నమూనాపై ఓటర్లందరికీ అవగాహన కల్పించేందుకు ఈ నమూనా యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో రవీంద్రరావు తెలిపారు. అనంతరం రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ హేమమాలిని, నందిగామ, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు తహసిల్దార్లు వై.సరస్వతి, వి.సుస్వాగతం, కె.రాజాకిషోర్, జి.మురళీధర్, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఆదరించండి



గరికపాడు(జగ్గయ్యపేట): నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో ఈ ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని గమనించి, రానున్న ఎన్నికల్లో ప్రజలు మరోసారి పార్టీకి అండగా నిలవాలని విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను కోరారు. మండలంలోని గరికపాడులో గురువారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకే ఓటేసి ఎమ్మెల్యేగా సామినేని ఉదయభానును, ఎంపీగా కేశినేని శ్రీనివాస్ (నాని)ని గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు బజారు రవికుమార్, సాయి, కృష్ణకుమారి, శారద, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

బీసీలకు వెన్నుదన్నుగా సీఎం జగనన్న



జగ్గయ్యపేట అర్బన్: సమాజంలో వెనుకబడిన కులాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వెన్నుదన్నుగా నిలుస్తూ వారికి సముచిత స్థానం కల్పిస్తున్నారని జగ్గయ్యపేట నియోజకవర్గ బీసీ నేతలు పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నియోజకవర్గ బీసీ నేతలు సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉదయభాను బీసీల్లో ప్రతి వర్గాన్ని గుర్తించి అనేక పదవులు కేటాయించి వారి అభ్యున్నతికి కృషిచేశారన్నారు. అందుకు కృతజ్ఞతగా ఈనెల 15వ తేదీ సాయంత్రం 4 గంటలకు స్థానిక ఎస్‌జీఎస్ కళాశాల ఆవరణలో బీసీ ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బీసీలంతా తరలిరావాలని కోరారు. పేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పెనుగంచిప్రోలు తిరుపతమ్మ దేవస్థానం చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, పార్టీ బీసీ సెల్ పేట మండల అధ్యక్షుడు చాపల వెంకటేశ్వర్లు, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసగౌడ్, పార్టీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు పెంటి శ్రీనివాసరావు, పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు ఆవాల భవానీప్రసాద్, బీసీ సెల్ నియోజకవర్గ, పేట పట్టణ అధ్యక్షులు వేముల మల్లేశ్వరరావు, గుంజ లక్ష్మణ్, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, బీసీ సెల్ పెనుగంచిప్రోలు, వత్సవాయి మండలాల అధ్యక్షులు బత్తుల శ్రీనివాసరావు, రాగం కోటయ్య, బీసీ నేతలు దేరంగుల శ్రీను, టీఎస్.బ్రహ్మం పాల్గొన్నారు.

దక్షణామూర్తికి ప్రత్యేక పూజలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వర స్వామి వారి ఆలయం వద్ద దక్షిణామూర్తికి ఈవో కె.ఎస్.రామరావు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి దక్షిణం వైపు ప్రతిష్టించిన దక్షిణా మూర్తి విగ్రహానికి ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహించగా, ఈవో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

జగ్గయ్యపేట అర్బన్: రంజాన్ పండుగను జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని ముస్లింలు వేకువజామునే ఐదు గంటలకు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. పండుగను పురస్కరించుకుని బంధుమిత్రులకు ప్రత్యేకంగా తయారుచేసిన సేమియా పాయసం అందజేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక బలుసుపాడు రోడ్డులోని చారిత్రక ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో మత పెద్ద షేక్ ఇబ్రహీం మౌలానా ఈదుల్ ఫితర్ సందేశాన్ని ఇచ్చారు.

ఉదయభాను ప్రార్థనలు..

ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, యువనాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్, నాయకులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఉదయభాను, మతపెద్ద షేక్ ఇబ్రహీం మౌలానాకు, ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పఠాన్ ఫిరోజ్‌ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ మహ్మద్‌అక్బర్, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ మొహిద్దీన్, జామియా మసీదు కమిటీ ప్రెసిడెంట్ జలీల్, షాదీఖానా కమిటీ ప్రెసిడెంట్ బాషా, వక్ఫ్‌బోర్డు జిల్లా కార్యదర్శి షేక్ జుబేర్, ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు పఠాన్ అక్బర్‌ఖాన్, ఈద్గా వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ అలీ, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఖాదర్‌బాబు, మాజీ కౌన్సిలర్ జాన్‌బాషా, మైనార్టీ నాయకులు అబ్దుల్ రజాక్, ఎస్‌ఎస్పీ సైదా, లాలు పాల్గొన్నారు.



ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న విప్ ఉదయభాను, ముస్లింలు



నందిగామలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

వత్సవాయి మండలంలో...

వత్సవాయి : ముస్లింలు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే మసీదులకు వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వత్సవాయి, దబ్బాకుపల్లి, తాళ్లూరు. చిట్టేల, భీమవరం, మంగొల్లు తదితర గ్రామాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సహపంక్తి భోజనాలు చేసి పండగను సంతోషంగా జరుపుకున్నారు.

పెనుగంచిప్రోలు మండలంలో..

పెనుగంచిప్రోలు: రంజాన్ పర్వదినాన్ని మండల ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక పురాతన జుమ్మా మసీదులో పెద్ద సంఖ్యలో ముస్లింలు మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. మండలంలోని అనిగండ్లపాడు, కొణకంచి, నవాబుపేట, ముండ్లపాడు తదితర గ్రామాల్లో ముస్లింలు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



జుజ్జూరులో నమాజ్ చేస్తున్న ముస్లింలు

కంచికచర్ల మండలంలో...

కంచికచర్ల : రంజాన్ పండుగను పురస్కరించుకుని మండలంలోని పెండ్యాల, కంచికచర్ల, పరిటాల, మోగులూరు, చెవిటికల్లు, గొట్టుముక్కల, కీసర, గండేపల్లి తదితర గ్రామాల్లోని మసీదుల్లో ముస్లింలు గురువారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

నందిగామ మండలంలో...

నందిగామ: నందిగామ డివిజన్ వ్యాప్తంగా రంజాన్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మసీదులు, ఈద్గాలు ముస్లింలతో నిండిపోయాయి. చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా సంప్రదాయ దుస్తులు ధరించిన ముస్లింలు ఈద్గాలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నందిగామ అశోక్ నగర్‌లోని ఈద్గాలో నిర్వహించిన ప్రార్థనల్లో వేలాది మంది ముస్లింలు పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని అత్యంత ప్రేమానురాగాలతో పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దాన ధర్మాలు చేశారు. అదేవిధంగా మండలంలోని మాగల్లులో జరిగిన రంజాన్ ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో ముస్లింలతో కలిసి కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ పాల్గొన్నారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రామిరెడ్డిపల్లి, రుద్రవరం, పెద్దవరం తదితర అన్ని గ్రామాల్లో ముస్లింలు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

వీరులపాడులో..

వీరులపాడు: మండలంలో రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. వేకువజామునే ఈద్గా, మసీదులకు ముస్లింలు పెద్ద సంఖ్యలో చేరుకుని ప్రత్యేక నమాజ్‌లు చేశారు. జుజ్జూరు, అల్లూరు, వెల్లంకితోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో రంజాన్ వేడుకలను భక్తిశ్రద్ధతో జరుపుకున్నారు. ముస్లిం పెద్దలు మాట్లాడుతూ రంజాన్ పండుగ విశిష్టతను వివరించారు. ప్రతిఒక్కరు తోటివారితో ప్రేమతో మెలగాలని సూచించారు.



దబ్బాకుపల్లిలో సందేశమిస్తున్న మతపెద్దలు



కంచికచర్ల మండలం పెండ్యాలలో..



పెనుగంచిప్రోలులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



మాగల్లులో ముస్లింలతో కలసి నమాజ్ చేస్తున్న కేడీసీసీబీ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్

● త్యాగనిరతికి చిహ్నం రంజాన్

నందిగామ టౌన్: రంజాన్ మాసంలో నిర్ణీత సమయానికి నిద్ర లేవడం,..మితాహారం..నమాజ్ చేయడం..మనిషిని బాధ్యతాయుతమైన, ఆధ్యాత్మిక జీవన విధానానికి దగ్గర చేస్తుందని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. రంజాన్ పండగ సందర్భంగా నందిగామలోని ఈద్గా, పెద్ద మసీదు వద్ద ముస్లింలకు గురువారం వారు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ త్యాగనిరతికి, దానగుణానికి చిహ్నమని కొనియాడారు. అనంతరం ముస్లింలు నిర్వహించిన ప్రత్యేక నమాజ్‌లలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ముతావల్లి షేక్ ఖాజా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్, నాయకులు షేక్ కరిముల్లా, షేక్ మున్నా, షేక్ ఖాలిక్, షేక్ రసూల్, ఎండీ అమీన్, షేక్ యాకుబ్ అలీ, రజ్వీ, చిరుమామిళ్ల చైతన్యకుమార్, నెలకుదిటి శివనాగేశ్వరరావు, పెద్దసంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.



నందిగామ ముస్లింలతో కలిసి నమాజ్ చేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ అరుణకుమార్

పూలే సేవలు స్ఫూర్తిదాయకం

నందిగామ టౌన్: మహాత్మా జ్యోతిరావు పూలే నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ థామస్ పెయిన్ రచించిన రైట్స్ ఆఫ్ మ్యాన్ పుస్తకం పూలేను ఎంతగానో ప్రభావితం చేసిందని, ఆ స్ఫూర్తితోనే సమాజంలోని రుగ్మతలను రూపుమాపేందుకు పూలే అహర్నిశలు కృషి చేశారని గుర్తుచేశారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి, బాలికా విద్యకు పూలే చేసిన సేవలు శ్లాఘనీయమన్నారు. అణచివేతకు గురైన బడుగు, బలహీనవర్గాల ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపారన్నారు. వారి హక్కుల కోసం పోరాడిన మహోన్నత నాయకుడు పూలే అని కొనియాడారు. జెడ్పీటీసీ సభ్యుడు గాదెల వెంకటేశ్వరరావు, పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, నాయకులు నెలకుదిటి శివనాగేశ్వరరావు, గుడివాడ సాంబశివరావు, చిరుమామిళ్ల చైతన్యకుమార్, సూరె రామారావు, వడ్డెల్లి శ్రీను, పాకాలపాటి కిరణ్, షేక్ కరిముల్లా, నాదెండ్ల నరేంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యాయవాదుల ఆధ్వర్యంలో ..

నందిగామ: నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి న్యాయవాదులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు పూలే చేసిన సేవలను కొనియాడారు. న్యాయవాదులు కన్నెగంటి జీవరత్నం, అద్దంకి మణిబాబు, మట్టా ప్రసాద్ , కాట్ర సత్యనారాయణ, విజయ్‌కుమార్, మౌలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

పోరాట యోధుడు పూలే..

జగ్గయ్యపేట అర్బన్: సాంఘిక అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమించిన భారతదేశపు మొట్టమొదటి సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కొనియాడారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో గురువారం జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ నేతలతో కలిసి విజయవాడ రోడ్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ఉదయభాను పూలమాలలువేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం విప్ ఉదయభాను మాట్లాడుతూ దేశంలో పేదరిక, కుల, అస్పృశ్యత నిర్మూలనకు పోరాడిన మొట్టమొదటి పోరాట యోధుడు, నవయుగ వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. ఆయన సేవలు శ్లాఘనీయమని పేర్కొన్నారు. విద్య, సమానత్వం ద్వారానే సామాజిక, ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే పూలే ఆలోచన విధానాన్నే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యాచరణలో పెట్టారని వివరించారు. పూలేకు నివాళులర్పించిన వారిలో ఏపీ నెడ్ క్యాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పార్టీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు పెంటి శ్రీనివాసరావు, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు ఆవాల భవానీప్రసాద్, ఎస్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి బద్దూనాయక్, పార్టీ మండల అధ్యక్షుడు మండవ శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కార్యదర్శి చెరుకుమల్లి రాంబాబు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు చాపల వెంకటేశ్వర్లు, మాతంగి వెంకటేశ్వర్లు, ప్రహ్లాద్, ఖాదర్‌బాబు, కాశి కిషోర్, దువ్వల రామకృష్ణ, కృష్ణమూర్తి, న్యాయవాది నాగభూషణం, కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు ఉన్నారు.



పూలేకు నివాళులర్పిస్తున్న ఉదయభాను, నాయకులు



పూలేకు నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

వైఎస్సార్ సీపీలోకి 40 కుటుంబాలు

నందిగామ టౌన్: పొత్తులతో వస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని నమ్మే స్థితిలో రాష్ట్రప్రజలు లేరని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ అన్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామానికి చెందిన 20కుటుంబాలు గురువారం టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. షేక్ కరిముల్లా, చింతల శివయ్య, ఉప్పుతోళ్ల గోపి, చింతల వెంకటరావు, కొవ్వూరు కోటేశ్వరరరావుతోపాటు పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్సీ అరుణకుమార్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ టీడీపీని ప్రజలు నమ్మడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్షానే ఉన్నారన్నారు. ముఖ్యంగా చంద్రబాబు 14ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసినా ఆయన పేరు చెబితే ఒక్క పథకం కూడా గుర్తుకురాదని విమర్శించారు. టీడీపీకి కాలం చెల్లిందని ఒంటరిగా వస్తే గెలవలేరని తెలిసే జనసేన, బీజేపీలతో కలిసి కూటమిగా వస్తున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి చల్లా బ్రహ్మేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ పూలా రాంబాబు, నాయకులు పూలా పుల్లయ్య, రమావత్ రాము, నల్లమల్లి మురళి పాల్గొన్నారు.



రామన్నపేటలో వైఎస్సార్ సీపీలో చేరిన వారితో ఎమ్మెల్సీ అరుణకుమార్

రామన్నపేటలో..

చందర్లపాడు మండలం రామన్నపేటలో 20 కుటుంబాలవారు బుధవారం రాత్రి టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్సీ అరుణకుమార్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎంపీపీ గుడేటి నాగమల్లేశ్వరీ, వైస్ ఎంపీపీ చెన్నవరపు కల్పన, జెడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, పార్టీ మండల కన్వీనర్ కందుల నాగేశ్వరరావు, నాయకులు ఆల ప్రభు, శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

విప్ ఉదయభాను

పెనుగంచిప్రోలు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాల్సి ఉందని జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని పెనుగంచిప్రోలులో గురువారం ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ప్రతి ఇంటికి రూ.1లక్ష నుంచి రూ.8లక్షల వరకు లబ్ధిచేకూరిందన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని వందలాది కోట్లరూపాయలతో అభివృద్ధిపథంలో నడిపించినట్లు తెలిపారు. పెనుగంచిప్రోలుకు ఆయా అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా రూ.50కోట్ల మేర మేలు చేకూరిందని వివరించారు. రూ.14కోట్లతో శ్రీతిరుపతమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. రూ.3.50కోట్లతో పాఠశాలలను, రూ.కోటితో పార్క్, రూ.2.50 కోట్లతో జలజీవన్‌మిషన్ నిధులతో తాగునీటి పైపులైన్, సంప్, ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం పనులు చేపట్టామన్నారు. పోలీస్‌స్టేషన్ సెంటర్ నుంచి అమ్మవారి ఆలయం వరకు రూ.25 లక్షలతో తారురోడ్డు నిర్మించామని వివరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. రానున్న 30 రోజులు ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి సైనికుల్లా పనిచేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కేశినేని నానికి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నెడ్‌క్యాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్, నియోజకవర్గ పరిశీలకులు నూతలపాటి హనుమయ్య, సర్పంచి వేల్పుల పద్మకుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, పార్టీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, మైనింగ్, పూసల కార్పొరేషన్ డైరక్టర్లు బత్తుల రామారావు, చేని కుమారి, కెడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జగ్గయ్యపేట మున్సిపల్ మాజీ చైర్మన్ ఇంటూరి చిన్నా, సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు వూట్ల నాగేశ్వరరావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాదల వీరయ్య చౌదరి, జిల్లా ఎస్సీసెల్ కార్యదర్శి పంద్రకోల శ్రీను, కనకదుర్గమ్మవారి ఆలయ డైరెక్టర్ నంబూరి రవి, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, ట్రేడ్ యూనియన్ మండల కన్వీనర్ దేరంగుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విప్ ఉదయభాన

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

పెద్దాపురం(వీరులపాడు): ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో నిబంధనలు అతిక్రమించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నందిగామ రూరల్ సీఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. మండలంలోని పెద్దాపురం గ్రామంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలతో గురువారం రాత్రి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ మహాలక్ష్మణుడు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పాముకాటుతో ఉపాధి కూలీ మృతి

రామచంద్రాపురం(వత్సవాయి) : పాముకాటుతో ఉపాధి కూలీ మృతిచెందిన సంఘటన గురువారం మండలంలోని రామచంద్రాపురంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఉపాధి కూలీ మేకల ముత్తయ్య(56) గురువారం ఉపాధి పనులు చేస్తుండగా, పాముకాటుకు గురయ్యాడు. వెంటనే అప్రమత్తమైన తోటి కూలీలు ముత్తయ్యను జగ్గయ్యపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే అతను మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.పోస్టుమార్టం అనంతరం ముత్తయ్య మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. ముత్తయ్య కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటామని ఏపీవో ఎస్.ప్రమీల తెలిపారు.

వృద్ధులకు చీరల పంపిణీ

పెనుగంచిప్రోలు: సేవా కార్యక్రమాలు ఎంతో తృప్తినిస్తాయని విమలాభాను ఫౌండేషన్ చైర్‌పర్సన్ సామినేని విమలాభాను అన్నారు. రంజాన్ సందర్భంగా గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ నాయకులు, నూర్‌భాషా సంఘం మండల అధ్యక్షుడు షేక్ గాలీబ్‌సాహెబ్, కుమారులు రహీం, మస్తాన్ ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. నెడ్‌క్యాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్, సర్పంచి వేల్పుల పద్మకుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, వూట్ల నాగేశ్వరరావు, ఆలయ డైరెక్టర్ బెజవాడ శ్రీనివాసరావు, కాకాని పద్మ, బొమ్మి రాణి, వెంకటలక్ష్మి, శారద పాల్గొన్నారు.

పోలీసులకు సహకరించాలి

అన్నవరం(జగ్గయ్యపేట): గ్రామంలో శాంతియుత వాతావరణం కొనసాగాలని చిల్లకల్లు ఎస్సై సతీష్ సూచించారు. గ్రామంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని అన్నవరం గ్రామంలో గురువారం రాత్రి శాంతి భద్రతలపై గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీల నాయకులు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ గ్రామం తెలంగాణా పక్కనే ఉండటంతో అక్రమ మద్యం సరఫరా అయ్యే అవకాశం ఉందని, అటువంటి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులను కోరారు.

నందిగామలో...

నందిగామ: త్వరలో నిర్వహించే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఇన్‌స్పెక్టర్ హనీష్ సూచించారు. పట్టణంలోని డివిఆర్ కాలనీలో గురువారం రాత్రి కాలనీవాసులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హనీష్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ప్రతిఒక్కరు సంయమనం పాటించాలన్నారు. ఎవరైనా వివాదాలకుపోయి ఇబ్బందులు తెచ్చుకోవద్దని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సై పండు దొర, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నందిగామ ఇన్‌స్పెక్టర్ హనీష్



మాట్లాడుతున్న చిల్లకల్లు ఎస్ఐ సతీష్